# జగదీష్ నాదెండ్ల

రమణజీవి

**తెల్లారింది. రాత్రంతా దాదాపు నిద్రపోకుండా గడిచిపోయింది. విసుగు... అసహనం... ఎంత భయం!**

**అంత నీరసంలో కూడా లేచి వెళ్ళి అద్దంముందు నించున్నాను. బహుశా ఈ నలభై ఏడేళ్ళ జీవితంలో నావైపు ఇంత పరిశీలనగా చూసుకోడం ఇదే ప్రథమం కావొచ్చు. కొత్తగా వుంది.**



నొసలు ఇంత ఎత్తు వుంటాయా నాకు? కళ్ళ గుంటల్నిండా చిక్కగా నిండిన చీకట్ల మధ్య భయంగా మెరుస్తున్న కళ్ళు. ఈ శరీరం రెండుగా విడిపోవడానికి వున్న అవకాశాల గురించి ఆలోచనలు!

కళ్ళల్లో ఏదో మిస్సయింది. అంటే ఇదే ప్రథమం కాదు. ఇంతకు ముందూ ఇంతే పరిశీలనగా చూసుకున్న నా యౌవ్వన కాలం నాటి రోజులు గుర్తొచ్చి అనుకున్నాను. ఏదో మిస్సయింది... ఏదో...

ఆ గొంతు నన్ను వొదలడంలేదు.

టేప్‌రికార్డర్లో రికార్డ్ బటన్ నొక్కి మొహాన్ని మైక్ దగ్గరికి పోనిచ్చాను.

'హలో! జగదీష్ నాదెండ్ల హియర్. క్రియేటివ్ డైరెక్టర్ ఫ్రం శ్యామ్ అండ్ శ్యాం విజువల్స్' అన్నాను. తరవాత టేప్‌ను కొంచెం రివైండ్ చేసి ప్లే చేశాను.

అచ్చం అతడిలాగే వుంది నా గొంతు లేక అతడి గొంతు నాలాగే వుంది.

గట్టిగా వూపిరి తీసి వొదిలాను. నా వెడల్పాటి పాదాలు ఎక్కువసేపు శరీరాన్ని మోయలేకపోతున్నాయి. పక్కనే వున్న కుర్చీలో కూలబడ్డాను.

మొన్న రాత్రి పన్నెండు గంటలకి వొచ్చింది ఈ ఫోన్ కాల్ మొదటిసారి.

టీవీలో ఏ ఎక్షన్ ఛానల్‌లో మునిగివున్న నేను విసుగ్గా చారిగాడే అయుంటాడనుకుంటూ ఫోన్ తీశాను.

'హలో'

'హలో'

'జగదీష్'

'జగదీషా'

'ఆ జగదీషే! జగదీష్ నాదెండ్ల. క్రియేటివ్ డైరెక్టర్ ఫ్రం శ్యామ్ అండ్ శ్యామ్ విజువల్స్'

అది నా పేరే. నా డిసిగ్నేషనే. నా గొంతులాగే వుంది, ఎక్కడో అద్దంలోంచి వింటున్నట్టు. ఇతర్ల గొంతును గుర్తుపట్టినంత సులభంగా నా గొంతును చప్పున గుర్తించలేకపోయాను. ఎందుకంటే ఎప్పుడూ అంత స్పష్టంగా విననట్టుంది.

'యేయ్ రాజారాం ఏం పన్లేదా రాత్రిపూట...' అన్నా.

'రాజారామా? నన్ను గుర్తుపట్టలేదు కదూ...' చిన్న నవ్వు తర్వాత ఫోన్ పెట్టేసిన చప్పుడు.

ఇది గ్యారంటీగా రాజారాం పనే! వాడే ఇట్లాంటి మిమిక్రీలు చేసేది. వెంటనే రాజారాంకి రింగ్ చేద్దామనిపించింది. కానీ ఏఎక్షన్ నా దృష్టినీ, మనసునీ లాగేసుకుంది.

మరునాడు వుదయం గుర్తొచ్చింది కానీ ఆ రోజు ఆంధ్రా షుగర్స్‌కు నేషనల్ కాంపెయిన్ సబ్మిట్ చెయ్యాలి. హైలీ ప్రెస్టీజియస్ జాబ్! బుర్రంతా అదే సరిపోయింది. రాత్రి ఎనిమిదయ్యింది బాగా అలసిపోయి ఇంటికొచ్చేసరికి. అప్పుడు గుర్తొచ్చింది కానీ రాజారాంకి ఫోన్ చేసే మూడ్ లేదు.

పదింటికే మా ఆవిడ నిద్రపోతుంది. మా పెద్దాడు హౌస్‌సర్జన్. పాప సునీత సీఏ చేస్తోంది. కనీసం పదకొండు దాకా చదువుకుంటారు. వాళ్ళకు డిస్ట్రబెన్స్ లేకుండా బెడ్‌రూం తలుపుకి బోల్టేసి టీవీలో ఓ గంట పాటు టైమర్ పెట్టి 'ట్విస్టర్' సినిమాలో మునిగిపోయాను.

మధ్యలో అడ్వర్టయిజ్‌మెంట్లొస్తే వెనక్కి జారి ప్రశాంతంగా నిద్రపోతున్న మా ఆవిడవైపు చూశాను. ఈమెకెట్ల నిద్రపడుతుందో పడుకోగానే నాకర్థంకాదు. పగలంతా క్షణం తీరికలేకుండా గడుపుతుంది. పగలు తాలూకు ఎట్లాంటి బరువులూ ఆమె మనసులో వుండవు కాబోలు.

నేను గత పాతికేళ్ళుగా విస్తరింపచేసుకున్న నా అహంకార సామ్రాజ్యాన్ని అతి సున్నితంగా అన్ని సంబంధాలవైపు నుంచీ కాపాడుకుంటూ వచ్చేది ఈవిడే అని నాకు స్పష్టంగా తెలుసు. విస్తరించడం తెలిసినంతగా కాపాడుకొనే శక్తీ సంయమనం నాకు లేవనీ తెలుసు.

అందుకే నేను ఆమె పట్ల చాలా కేర్‌ఫుల్‌గా వుంటాను. ఏ విషయంలో ఆమెని ఇబ్బంది పెట్టను. అందుకే చాలామందికి మేము ఆదర్శం!

ఫోన్ మోగింది. టీవీలోనేమో అనుకున్నా. కాదు. నిజంగా ఫోనే! అనుకోకుండానే తలతిప్పి గోడ మీద టైమ్‌కేసి చూశాను.

సరిగ్గా పన్నెండు.

నొసలు చిట్లించి మోగుతున్న ఫోన్‌వంకే చూస్తున్నాను. చారా? రాజారామా?? ఈ రాస్కెల్ రాజారాంగాడికి పనేం లేనట్టుంది. చెప్తా వీడిసంగతి.

'హలో'

"......."

"హలో. ఎవరు. హలో... హల్లో..."

"నేనే! జగదీష్... నాదెండ్ల..."

"ఎవడ్రా రాస్కెల్"

"అఫ్‌కోర్స్ రాస్కెల్నే. కొంచెం కొంచెం గుర్తుపడుతున్నావు"

"ఎవడ్రా నువ్వు ఆ...! యూస్లెస్ ఫోలో రేయ్ రాజారాం"

అవతల నవ్వు! సిమెంటు రోడ్డు మీద ట్రంకుపెట్టెను ఈడ్చినట్టు.

"నవ్వుతావేంట్రా ఎవడంటే. పనేం లేదా?"

"చెప్పాగా ఎవర్నో. నీకర్థం కాకపోతే నేను చెయ్యగలిగిందేమీ లేదు"

"ఏందిరా అర్థమయ్యేది బటాచోర్నా కొడకా... పనీపాటాలేన్నాకొడకా"

"....."

"ఏంరా మాట్లాడవు. రేపు కాలరైడీ పెట్టి చెప్తా నీ పని" నాకు కోపం అంత తొందరగా రాదు. వస్తే మాత్రం నా అంత ఛండాలుడింకొకడుండడు.

ఫోన్ ధనామని పెట్టేశాను. కానీ ఆశ్చర్యం. వెంటనే రింగయింది మళ్ళీ. ఎంత ఫాస్ట్ రీడయిలింగయినా కొంత టైమ్ పడుతుందిగా. విసురుగా రిసీవర్ లేపాను.

"మొత్తానికి ఇప్పటికైనా నీ గురించి తెలుసుకుంటున్నావు. గుడ్. మరీ తిట్టుకోకు. ఇక చాలు! చెప్పేది విను. ఆపు... ఆపు... ఆగు! ఆపి వినడం నేర్చుకో... నేను జగదీష్ నాడెండ్లనే. నిన్ను నమ్మించాల్సిన ప్రత్యేక అవసరం నాకేమీ లేదు. కానీ జస్ట్ జాలితో కొన్ని విషయాలు చెబుతాను విను.

ఉదాహణకు ప్రపంచంలో అందరూ వొక్కలాగే స్నానం చెయ్యరు. కొందరు భుజాల దగ్గర్నించి వొళ్ళు రుద్దుకోడం ప్రారంభిస్తే కొందరు ఎదుర్రొమ్ము దగ్గర్నించీ మెడ దగ్గర్నించీ ముంజేతుల్నించీ పాదాల్నించీ తొడల్నించీ ఇట్లా ప్రారంభిస్తారు. కానీ నువ్వు అక్కణ్ణించి ప్రారంభిస్తావు. అవునా!

అక్కణ్ణించి ప్రారంభించి ఎడమ తొడనించి కిందికి దిగి పాదం రుద్దుకున్నాక కుడిపాదం నించి పైకొస్తావు

పొట్ట మీదికి. మళ్లీ వొకసారి కిందికి అక్కడికెళ్ళి అక్కణ్ణించి పొట్టా గుండెలూ కుడి భుజమూ ఎడమ భుజమూ తర్వాత రెండు చేతుల్తో వీపూ...

ఎప్పుడైతే అక్కణ్ణించి అన్నాడో అప్పుడే నా ఆవేశమంతా కరిగిపోయింది.

ఈ విషయం నాకు తప్ప ఎవరికీ తెలిసే అవకాశం లేదు. ఇన్నేళ్లబట్టీ స్నానం చేస్తున్నా రోజూ వొక్కలాగే చేస్తానన్న విషయం పట్ల స్పృహ కూడా మొదటిసారి కలిగింది.

"...నీ అడ్డ తిరుగుళ్లలో ఎప్పుడూ ఆరుబయట స్నానం చేస్తున్నప్పుడో లేక బాత్‌రూం చిల్లులోంచో ఎవరో చూసుండచ్చు అనుకుంటున్నావుకదూ. సరే!

నువ్వు అయిదో క్లాసులో వున్నప్పుడు మీ ట్యూషన్ సారు రామసుబ్బయ్య నిన్ను జుట్టుపట్టుకుని ట్యూషన్‌కి ఈడ్చుకెళ్లాడన్న కసితో రామసుబ్బయ్య కూతురికి మిఠాయి కొనిపెట్టి మీ పక్క మిద్దెమీద నాచుపట్టే గోడ పక్కన నాచంటే నీకు చాలా యిష్టంగా ఏం చేసావో గుర్తుందా...

నిజమే నిజమే గుర్తొస్తోంది. గోడకు పట్టే నాచంటే నాకు చాలా ఇష్టం.

"...చాలా! ఇంకాయేమన్నా చెప్పాలా. దేవరకొండ మీద నీ డైరీల్లో రాసుకున్న సంగతులు... ఓబుల్‌పతి హాస్పిటల్లో బల్బుల సంగతి... సెలవలకి సుందేరుపల్లి వెళ్ళినప్పుడు ఓ కోడి పట్ల నీ అనుచిత ప్రవర్తన... నువ్వు విశేషమైన భూతదయ కలిగిన వాడివిగా... తొమ్మిదో తరగతిలో నువ్వు అమితంగా పూజించే మేరీ మాతతో నీ కలలు..."

"ఆపాపు" గట్టిగా అరిచాను. "సరే. నువ్వు చెప్పినవన్నీ నిజాలే. నీకేవో శక్తులున్నాయి వొప్పుకుంటా. అయితే ఇంతకీ ఎవరు నువ్వు. ఎందుకిట్లా చంపుకు తింటున్నావు"

"అదే వొద్దంటున్నా. నమ్మడం నేర్చుకో. చెప్పానా జగదీష్ నాదెండ్ల"

"ఎట్లా పాసిబుల్? నువ్వు చెప్పేది నమ్మాలంటే నేను చిన్నప్పట్నించీ ఏర్పరచుకున్న చాలా నమ్మకాల్ని వొదులుకోవాల్సొస్తుంది"

"అది నీ ఇష్టం. నీ ఖర్మ"

"అంటే నేనే నువ్వా. మనిద్దరూ వొకటే అని చెప్పదల్చుకున్నావా"

"అవును... కాదు కూడా. ప్రపంచంలో ఏదీ వొక్కటిగా లేదు"

"దయచేసి నన్ను కన్ఫ్యూజ్ చెయ్యకు. ప్లీజ్ ఎవరు నువ్వు" అవతల వొక నవ్వు. నాలో పెరుగుతున్న అసహనం, కాగితపు పేలికలా మారిపోతున్నట్టు అశక్తత.

"చాలా తప్పులు చేశానని నాతో వొప్పించాలనా నీ వుద్దేశం"

"ఆ తప్పులు ఒప్పుల గొడవలన్నీ నీకూ. నీబోటి వాళ్లకు. పరిమితుల్ని విధించుకుని పరిమితులని తెలిసినా అందులోనే బతికే నీబోటి కప్పలకోసం"

"కప్పా నేను? సరే! నువ్వు అపరిమితుడివా?"

"నా గురించి తెలుసుకోడం శుద్ధ దండగ. నీకేమీ వుపయోగం లేదు. నీ గురించి తెలుసుకోడమే నీకు లాభిస్తుంది. చచ్చేలోపన్నా సుఖపడతావ్"

ఫోన్ పెట్టేసిన చప్పుడు.

అవతల నిశ్శబ్దం. "హలో... హల్లో..." చాలాసేపు పిలిచాను. నిశ్శబ్దం. ఫోనూ పెట్టడు. మాట్లాడడు. గంటకొకసారి లేచి ఫోనెత్తి హలో అంటూనే వున్నాను. కానీ అవతల అంతులేని ఓ నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దం మధ్యలో ఏవైనా శబ్దాలు వినిపిస్తాయేమో ఎక్కణ్ణించి చేస్తున్నాడో ఆచూకీ ఏమన్నా దొరుకుతుందేమోనని జాగ్రత్తగా విన్నాను. ఏవో బుసలు కొడుతున్న శబ్దం తప్ప ఏమీ మాటలు లేవు. పాముల మధ్య జీవిస్తుంటాడా ఆ జగదీష్ నాదెండ్ల! పాములన్నిట్నీ రిసీవర్ మీదికి వుసికొలిపాడా? ఈ ఫోన్ ఇక ఎప్పటికీ డిస్కనెక్ట్ కాదా!!

వొక పాము బుసతో శాశ్వతంగాకనెక్ట్ అయిపోయిందా నా జీవితం?!

ఈ రాత్రి గనక ఫోన్ చేస్తే మా ఆవిణ్ణి లేపి మాట్లాడించాలి. విషయం ఓ కొలిక్కి వచ్చే అవకాశం వుంది. ఈ విషయంలో నా శక్తిహీనత రుజువైపోయింది. వొక్క రోజులో నా అస్థిత్వం ఎంత పలచబడిపోయింది? పెద్దగా తెలివితేటల్లేని మా ఆవిడ మీద ఆధారపడాల్సిన గతి పట్టింది. అఫ్‌కోర్స్ తెలివితేటలు తక్కువైనా రూప కొన్ని విషయాల్లో చాలా ధైర్యస్థురాలు.

తెల్లారబోయే ముందు మధ్యలో ఓ పది నిమిషాలు ఓ కునుకు పట్టింది. ఆ కొంచెం సేపట్లోనే ఓ కల!

ఎవరో నా నోటినిండా అగ్గిపుల్లలు కూరినట్టు. వులిక్కిపడి లేచి చూస్తే ఫోన్ పెట్టేసి వుంది. డయల్ టోన్ వినపడుతోంది.

కళ్లు మండుతున్నాయి. ఓసారి మొహాన్ని గట్టిగా రుద్దుకుని వాష్‌బేసిన్ దగ్గరికివెళ్ళి చల్లనీళ్ళతో మొహం కడుక్కుంటూంటే కాస్త సేదదీగినట్టుగా అనిపించింది.

అప్పటికే మా ఆవిడ లేచి ఆశ్చర్యంగా నావేపు చూసింది. ఎందుకంటే నేనెప్పుడూ ఎనిమిది లోపల లేవను.

కాఫీ తాగుతూ బాల్కనీలో నీరెండకు కూచున్నాను.

'ఎవడు వాడు? ఎట్లా తెలిసాయి నా విషయాలన్నీ. అచ్చం నాలాగే ఎలా మాట్లాడుతున్నాడు?! కొంపదీసి నేను అతడు వొకటేనా! నేను రెండుచోట్ల ఎట్లా వుంటాను. ఎట్లా విడిపోతాను. లాజిక్ లేదు. అంతా ట్రాష్.

నేనంటే? నా వొంటివైపు ఓసారి చూసుకున్నాను. నా ఇంటివైపు ఓసారి చూశాను. పాలకు తోడు పెడుతున్న మా ఆవిడవేపు ఒకసారి చూశాను.

ఆఫీసుకు రానని ఫోన్‌చేసి చెప్పేశాను. పగలంతా చికాగ్గా గడిచింది. ఈ సమస్య ప్రపంచంలోఎవరికైనా వచ్చుంటుందా? మా ఆవిడ అరగంటసేపు అమృతాంజనం రాస్తూ కూచుంది. అప్పుడు కాస్త ఓ రెండు గంటలు కునుకు తీశాను. సాయంత్రం అయిదున్నరకి అందర్నీ సినిమా హాల్లో వొదిలేసి వొక్కణ్ణే ఇంటికొచ్చాను. తెలుగు సినిమాలు చూడను నేను.

తలుపు తెరవగానే లోపలున్న చీకటి చాలా వొంటరిగా కూచుని వున్నట్లు అనిపించి భయమేసింది. హాల్లో లైటు వెలిగించాక తలుపు బోల్టు పెట్టి బెడ్‌రూం తలుపును తెరవబోతూ ఆగాను. అందులోనూ ఓ వొంటరి చీకటి వుంటుందిగా.

తలుపు తీయగానే అది నామీద దూకితే పారిపోడానికి వీలుగా హాలు తలుపు తీసి అన్ని రూముల్లో లైట్లు వేశాక అప్పుడు హాలు తలుపు వేశాను, చీకటిని బయటికి తరిమేశానన్న వొక ధీమాతో.

ఓ గ్లాసెడు నీళ్లు తాగి బెడ్‌రూంలో కూచొని టీవీ రిమోట్ చేతికి తీసుకున్నాను.

టీవీ ఆన్ చెయ్యబుద్ధి కావడంలేదు. గోడకు దిండు ఏటవాలుగా పెట్టుకుని గోడకు ఆనుకున్నాను. తలంతా హైద్రాబాద్ ట్రాఫిక్‌లా వుంది.

నా బాల్యస్నేహితుడెవడన్నా ఇట్లా ఏడిపిస్తున్నాడా? అయినా కేవలం నాకు మాత్రమే తెలిసిన వివరాల్ని సైతం ఎలా చెప్పగలిగాడు? ఎదుటివాళ్ళ మనసులోని విషయాల్ని గ్రహించగలిగిన శక్తి వుండే అవకాశం వుందా? ఏమో వుండొచ్చు. వుండొచ్చు కాదు వుంది అనే అనుకుందాం ప్రస్తుతానికి. అయితే నన్ను వేధించడం వల్ల ఏమాశిస్తున్నాడు. బ్లాక్‌మెయిల్ చేయొచ్చా భవిష్యత్తులో. ఏమని చేస్తాడు. నేనేమన్నా హత్యలు చేశానా? దొంగతనాలు చేశానా?? అందరి జీవితాల్లో లాగే సమాజనిర్దేశాలకు లొంగని కొన్ని వ్యక్తిగత రహస్య విషయాలు వుండొచ్చు. వాటిని తవ్వి ఏం చెయ్యదలచుకుంటున్నాడు?

ఈ రాత్రి గనక ఫోన్ చేస్తే మా ఆవిణ్ణి లేపి మాట్లాడించాలి. విషయం ఓ కొలిక్కి వచ్చే అవకాశం వుంది. ఈ విషయంలో నా శక్తిహీనత రుజువైపోయింది. వొక్క రోజులో నా అస్థిత్వం ఎంత పలచబడిపోయింది? పెద్దగా తెలివితేటల్లేని మా ఆవిడ మీద ఆధారపడాల్సిన గతి పట్టింది. అఫ్‌కోర్స్ తెలివితేటలు తక్కువైనా రూప కొన్ని విషయాల్లో చాలా ధైర్యస్థురాలు. ఓసారి చిక్కడపల్లిలో స్కూటర్ తగిలి సూరి అనే గూండాతో గొడవైనప్పుడు నేను భయపడుతూంటే తనే ఎదిరించి వాణ్ణి తోక ముడుచుకునేలా చేసింది. ఆడవాళ్ళతో ఎందుకని ఆ గూండా పారిపోయాడని అనుకున్నాను అప్పట్లో. కానీ ఇప్పుడనిపిస్తోంది రూపలో ఆడతనంతోపాటు ధైర్యం కూడా వుందని.

గోడకేసి చూశాను. ఎనిమిదీ ముప్పయైదు. ఇంకో అరగంట పడుతుంది పిల్లలు మా ఆవిడా రావడానికి. ముఖ్యంగా మా ఆవిడ కోసం జీవితంలో ఎప్పుడూ చూడనంత గాఢంగా ఎదురుచూస్తోంది నా మనసు.

హఠాత్తుగా కరెంట్ పోయింది.

చిమ్మచీకటి!

బెడ్‌మీదినించి వొక్క ఎగురు ఎగిరి దూకి పరిగెత్తుకుంటూ దారిలో వున్న వాటిని తన్నుకుంటూ హాల్లోంచి బయటి తలుపు విసురుగా తెరిచి బాల్కనీలోకి దూకాను. ఈలోపల నావీపు మీద ఎన్నిసార్లు దాడి చేసిందో చీకటి! బాల్కనీలోంచి ఎదురు ఫ్లాట్‌లో మనుషుల

www.sexualcounselling.com www.Abhisarika.com



అభిసారిక

ఈ నెల సంచిక మార్కెట్లో ఉన్నది

లైంగిక ఆరోగ్య మాసపత్రిక

దేశంలో 52 సం॥ల సుదీర్ఘ చరిత్రగల ఏకైక లైంగిక విజ్ఞాన మాసపత్రిక

ఎడిటర్ : డా॥ పూషా, Ph.D.

పాఠకుల సెక్సు సమస్యలకు జవాబులు, నిపుణులచే వ్యాసాలు, వ్యక్తిత్వ వికాస శీర్షికలతో నెలనెలా వెలువడుతోంది. లేని చోట్ల ఏజెంట్లు కావలెను.

Ramsha-Sirisha Publications, 40 Indl.Estate, SAMALKOT. © 327454.

## ద్విముఖి రుద్రాక్ష ప్రభావ - ఫలితాలు

భోగమున్న చోట మోక్ష ముండదు. మోక్షగామికి భోగముండదు. కాని భోగమోక్షములు శివకామేశ్వరి అర్చనతోనే సాధ్యమని శ్రీ జగద్గురు ఆదిశంకరుల అభిభాషణం. అట్టి శివకామేశ్వరి దేవుల ప్రతీకయే ఈ ద్విముఖ (రెండు ముఖాల) రుద్రాక్ష. ఇవి ప్రకృతి సిద్ధంగా రెండు గీతలతో గుండ్రంగా ఉంటాయి. (చదునుగా పెద్దవిగా ఉన్నవి భద్రాక్షలు) అర్ధనారీశ్వర స్వరూపమే ఈ రుద్రాక్ష. భార్యాభర్తల అన్యోన్య దాంపత్యానికి, భాగస్వాముల మధ్య దీర్ఘకాల అవగాహనకు, అందరితో సత్సంబంధములకు ఇంకా తన నుంచి ప్రపంచంలోని సకల వాస్తు, విషయ, వ్యాపార వ్యవహారాదులలో వ్యతిరేకతలను పోగొట్టి మిత్రుత్వాన్ని ప్రసాదిస్తుంది. ప్రేమ, అభిమానాలను వృద్ధి చేస్తుంది.

ప్రాపంచిక విషయాలలో సదా సర్వదా అనుకూలతను, ఆధ్యాత్మిక సాధనలో సద్గురుగా ద్విముఖి రుద్రాక్ష వనిచేస్తుంది. కుటుంబ సౌఖ్యం, భోగమైశ్వర్యాదులను ప్రాప్తింపచేయును. శివ, శక్తి స్వరూపమైన ఈ రుద్రాక్ష యోగ సాధకులకి అత్యంత ఉపకారి. మూలధార చక్రం నుండి సహస్రార చక్రం వరకు వ్యాపించి వున్న కుండలిని శక్తి- శివ శక్త్యాత్మకము- కావున ఈ రుద్రాక్ష ధారణచే చేసే సాధన సులభంగా, శీఘ్రంగా ఫలములందించును. ఆయుర్వేద వైద్యశాస్త్రంలో అధిక రక్తపోటుకు ఈ రుద్రాక్ష అద్భుత నివారణగా చెప్పబడింది. రాగి పాత్రలో నీళ్ళుపోసి, అందులో ద్విముఖి రుద్రాక్షని ఉంచి, ఒకరాత్రిఅలాగే వుంచి ఉదయమే రుద్రాక్ష తీసివేసి ఆ నీటిని తాగితే రక్తపోటు తగ్గుతుంది. క్రమంగా కొన్నిరోజులు ఈవిధంగా చేస్తే అధిక రక్తపోటు సమస్య పూర్తిగా నివారింపబడే అవకాశముంది. సోమవారం లేదా శుక్రవారం ఏకాదశి లేదా పౌర్ణమి తిథులలో పట్టుదారం కాని, బంగారం, వెండి లేదా రాగితో ఈ రుద్రాక్షను చేయించి "ఓం శ్రీం హ్రీం గౌరీ శంకరాయనమః" అనే మంత్రంతో 108 సార్లు ఆవుపాలతో అభిమంత్రించి ధరించవలెను.

– డా॥ ఆమంచి బాలసుధాకరశాస్త్రి

**SRI MAHARISHI RUDRAKSHA & NAVARATHNA EMPORIUM**
No. : 13 Gayathri Towers,
Opp. Old Busstand,
Near Kesineni Tours & Travels
VIJAYAWADA-2
Phones : 0866-570199, 663335
*BRANCH OFFICE :*
6-3-354/10, Hindinagar,
Punjagutta, HYDERABAD.
Phone : 040-6636686, 6636696

అలికిడి చూశాక మనసు కాస్త కుదుటపడింది.

"ఏమిటండీ! ఇక్కణ్ణించున్నారు" అడిగింది మా ఆవిడ పిల్లలతో వచ్చి సినిమా నించి.

"గాలి కోసం"

"పదండి పదండి గాలేంటి. చలేసి చస్తూంటే. పైగా మజ్ఞానమంతా తల నెప్పంటిరి. కాండిల్ కూడా వెలిగించ లేదే"

భోంచేసి అందరమూ పడుకున్నాము. యథాప్రకారం మా ఆవిడ సన్నగా గురకపెడుతోంది. నేను టైమ్‌కేసి చూస్తూ పడుకున్నాను.

ఇంక పదినిమిషాలుంది పన్నెండుకు. నేను ఫోన్ కాల్‌ని ఎదుర్కోడానికి మనసుని సిద్ధం చేసుకుంటున్నాను. లేదా అలా అనుకుంటూ గడుపుతున్నాను. ఫోన్ మోగింది. సమయం సరిగ్గా పన్నెండు!

భయం! అతడు మాట్లాడే మాటలకు కాదు, అతడి వునికిని తల్చుకుని. నా లోపల్నించే వూడిపడతాడా? నేనే వూడిపోయి వున్నానా దేనినించో? స్వయంగా నాకంటూ ఓ బలమైన అస్తిత్వం లేదా?! దేనికో అంటిపెట్టు కోవడం వల్లే నేనున్నానని అనిపించి, హఠాత్తుగా విపరీతమైన నీరసం ఆవరించుకుంది. అరిచేతులు చెమటతో తడిసి ఫోన్ తీస్తూంటే జారుతోంది.

"హలో" అన్నాను.

"హలో నేనండీ" మా ఆవిడ గొంతు!

అయోమయంగా ఓ కేక పెట్టాలనిపిస్తోంది. ఏం జరుగుతోంది ఈ ఇంట్లో? మనుషులు వొక్కటిగా వుండకుండా కూడా వుండొచ్చా? రెండు చోట్ల... రెండు గొంతుల్తో... రెండు స్వభావాల్తో... నాకేమన్నా అయిందా లేక బయటి ప్రపంచంలో ఏదో అసాధారణమయింది జరుగుతోందా?


వక్కనే నిద్రపోతున్న మా ఆవిడకేసి చూశాను. సన్నగా గురక. వొణుకుతున్న చేత్తో ఫోన్‌ని చెవికానించుకుని వింటున్నాను.

"నేనేనండీ. మాట్లాడరేంటి. అఫ్‌కోర్స్ అవసరం కూడా లేదనుకోండి ఇహ. ముప్పయి అయిదేళ్ళ "మన ముదనష్టపు బతుకు తాలూకు జ్ఞాపకాలు... ఆ జ్ఞాపకాలు వదలకే ఈ మాటలు. బహుశా ఇవి నా ఆఖరి మాటలు. నా గొంతు వినడం ఇదే ఆఖరు"

"ఎందుకు ఎందుకు"

"ఎందుకంటే... నేను ఇహ అయిదు నిమిషాల్లో చచ్చిపోతున్నాను"

"ఎందుకు ఏమయింది"



"ఎందుకో చెప్పు రూపా. ప్లీజ్. ఎప్పుడైనా నువ్వడిగింది కాదన్నానా. మొన్ననే సుభద్రవాళ్లు కొన్నారంటే పర్సనల్ లోన్ తీసి రవ్వల నెక్లెస్ కొనిపెట్టలేదూ. చెప్పు ప్లీజ్. ప్లీజ్... ఇంత కాఠిన్యం ఎక్కడిది రూపా నీకు? అందులో నాపట్ల! అసలెప్పుడైనా ఇట్లా మాట్లాడేవా నాతో?! అసలు నా మాటకు ఎదురు చెప్పావా"
"ఎక్కువ సమయంలేదు. కేవలం నాలుగు నిమిషాలే"
"రూపా నాకు కోపం వస్తోంది. తెలుసుగా కోపం నాకు ఎప్పుడూ రాదు. వస్తే ఎట్లా వుంటుందో.

"బతకాలని లేదు"

"ఎందుకు రూపా! నిన్ను ప్రాణంగా చూసుకుంటానే. నీకేం తక్కువయింది. పొద్దున పాలు కూడా తోడుపెట్టావే. చాలా మామూలుగానే వున్నావే"

"అది చెప్పాల్సింది నేను. మీరు కాదు మహానుభావా"

"పోనీ అవన్నీ. కనీసం నన్ను క్షమించలేవా ప్లీజ్"

"ఇంకొక్క అయిదు నిమిషాలు ఈ లోకంతో నాకు రుణం తీరిపోతుంది"

"ఎందుకో చెప్పు రూపా. ప్లీజ్. ఎప్పుడైనా నువ్వడిగింది కాదన్నానా. మొన్ననే సుభద్రవాళ్లు కొన్నారంటే పర్సనల్ లోన్ తీసి రవ్వల నెక్లెస్ కొనిపెట్టలేదూ. చెప్పు ప్లీజ్. ప్లీజ్... ఇంత కాఠిన్యం ఎక్కడిది రూపా నీకు? అందులో నాపట్ల! అసలెప్పుడైనా ఇట్లా మాట్లాడేవా నాతో?! అసలు నా మాటకు ఎదురు చెప్పావా"

"ఎక్కువ సమయంలేదు. కేవలం నాలుగు నిమిషాలే"

"రూపా నాకు కోపం వస్తోంది. తెలుసుగా కోపం నాకు ఎప్పుడూ రాదు. వస్తే ఎట్లా వుంటుందో. ప్లీజ్ అట్లా మాట్లాడకు అయ్ కాంట్ స్పేర్ సంథింగ్స్" అంటున్నానే కానీ నా నిస్సహాయత వొక పక్క తెలుస్తూనే వుంది. నేనట్లా గట్టిగట్టిగా పిచ్చి పిచ్చిగా అరుస్తూండగానే-

"నీ నాశనమైన యింగ్లీషూ నువ్వూ. నీ కోపం నన్నేం చేస్తుంది? కనీసం నా గొంతన్నా చివరిసారి వింటావని ఇంకా తెగిచావని మమకారంతో చేశా ఫోను. ఆ అదృష్టం కూడా లేదు నీకు. నీ పుటకలోనే వుంది నీ శని... నీ మగపుటకే నీకు శాపం" ఫోన్ పెట్టేసిన చప్పుడు.

వొక రూపతో నా సంబంధం తెగిపోయింది!

ఇక్కడున్న రూప ఎవరు. ఆ రూపా నిర్జీవ శరీరమా ఈ రూపా? నా చేతి లోంచి ఫోన్ జారి పడింది.

మా ఆవిడ మొహం వైపు చూశాను. ప్రశాంతంగా ఉంది. గోడవేపు చూశాను. గడియారంతోపాటు గోడ కూడా తిరుగుతున్నట్లుంది నాలుగు నిమిషాల సేపు.

నాలుగు నిమిషాలు గడిచిపోయాయి. రూప వేపు చూశాను.

మొహం ప్రశాంతంగానే వుంది. కానీ కొద్దిగా నీలంగా. నిజంగా నీలమేనా?... అలా అనిపిస్తోందేమో! గుండెల మీద దుప్పటి మందంగా వుండడం వల్ల గుండెలు ఎగిసిపడడం స్పష్టంగా తెలీడంలేదు.

ప్రపంచంలో ఏదైనా జరగడానికి వున్న అవకాశం నాలోని జ్ఞానాన్ని నిట్టనిలువునా కూల్చేసింది. వొక శాశ్వతమైన వొంటరితనం నిలువెల్లా కమ్ముకుంటోంది. లక్షలాది జన సముద్రంలోకి వెళ్ళినా వొదలని వొంటరితనం!

గదినిండా ఖాళీ చేసి వెళ్ళిన మృగాల వాసన!

తుప్పుపట్టిన గడియారాల వాసన!!

ఎప్పట్నించో పరిచయమైన వాసనలే కాకపోతే మొట్టమొదటిసారి గుర్తుపట్టగలిగాను. అంతే!

సన్నపాటి గురక వినిపించడం లేదు. అయితే మామూలుగా కూడా తను మధ్యమధ్యలో గురక పెట్టదు.

పరీక్షించదానికి ముందుకు సాచిన నా చేతిని వెనక్కి తీసుకున్నాను.

ఎందుకంటే ఆవిణ్ణి ముట్టుకుంటే ఆమె ఏ ఎలుగుబంటిలానో నామీద దాడి చెయ్యొచ్చు. లేక ఏ పిశాచంలాగో గిర్రున తిరగొచ్చు.

కిటికీలో మూడు పెద్దపెద్ద కాకులు ఎగురుతున్నాయి. ఎంత ఎగిరినా కిటికీని దాటలేకపోతున్నాయి.

భయంతో నేలమీది కాళ్ళను కుర్చీలోకి లాక్కున్నాను, కుర్చీ కింద దాక్కున్న చీకటి స్ఫురించి. ●